## కీసరగుట్టలో భక్తుల సందడి



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

కీసర, డిసెంబర్ 25: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి గర్భాలయంలో మూలవిరాట్‌స్వామివారికి తేనె, ఆవు పాలు, పంచామృతంతో భక్తులు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు.

## అమిత్‌షాను పదవి నుంచి తొలగించాలి



ఉప్పల్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న బీఎస్పీ నాయకులు.

రామంతాపూర్,డిసెంబర్ 25: అమిత్‌షాను హోంమంత్రి పదవి నుంచి తొలగించాలని బీఎస్పీ డిమాండ్ చేసింది. బుధవారం ఉప్పల్ చౌరస్తాలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి గౌడ సుదర్శన్,రాష్ట్ర అధికార ప్రధాన కార్యదర్శి నీలం అనితారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్‌ను అవమానించడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశ్,రాజయ్య,రవీందరనాయక్,జ్ఞానేశ్,ఎస్వేవల్లి,కొండ అప్పరావు,ముత్యాల కృష్ణా,నర్సింగ్‌రావు,హనుమంత్,శ్రీరామ్ ,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## హోమియో వైద్య శిబిరానికి స్పందన

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 25: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో సీనియర్ హోమియో కన్సల్టెంట్ డాక్టర్ మాణిక్ ప్రభు సహకారంతో సన్‌రైజ్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా హోమియో వైద్య శిబిరం జరిగింది. సన్‌రైజ్ ఛారిటబుల్ ట్రస్టు సేవలను తెలంగాణ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.నర్సింహారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ అభినందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రమాదేవి మహిపాల్ గౌడ్ తన వంతు ఆర్థిక సహాయంగా రూ. 5 వేల నగదును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా 200 మందికి పైగా రోగులకు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు వై.సుందర్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, సభ్యులు సోమయ్య, వీరారెడ్డి, బాబు, దేవేందర్, ఐలయ్య, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



హోమియో వైద్య శిబిరంలో పాల్గొన్న చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్



దమ్మాయిగూడలో పాస్టర్ దయాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి




మల్లాపూర్ : మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ రాజీవ్‌నగర్ క్రైస్ట్ గోస్పల్ మినిస్ట్రీ చర్చిలో కార్పొరేటర్ జె. ప్రభుదాస్‌తో కలిసి పాల్గొని ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.



ఘట్‌కేసర్ రూరల్ : ఎన్ఎఫ్‌సీనగర్ చర్చిలో మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ రమాదేవిమహిపాల్ గౌడ్

# క్రీస్తు బోధనలు అనుసరణీయం

- ఘనంగా క్రిస్మస్ వేడుకలు
- పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
- కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు
- పాల్గొన్న ఎమ్మెల్యేలు మల్లారెడ్డి,లక్ష్మారెడ్డి



మేడ్చల్‌లోని ఎన్జీవోల సంఘం కాలనీలోని సీఎస్ఐ వెస్లి చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఫాదర్ ఎంజే ప్రభాకర్‌రావు, చర్చి కమిటీ కార్యదర్శి స్వామిదాస్, సభ్యుడు సుబ్బరాంరెడ్డి, కౌన్సిలర్లు మణికంఠాగౌడ్, వేముల శ్రీనివాస్ తదితరులు

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 25 : దమ్మాయిగూడ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నేత, పాస్టర్ దయాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పార్థనలు చేశారు. క్రిస్టియన్లకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నూతన క్యాలెండర్‌ను దమ్మాయిగూడ, నాగారం మున్సిపల్ చైర్మన్లు వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, కౌకుంట్ల చంద్రారెడ్డితో కలిసి మల్లారెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ ఏసు బోధనలు అనుసరణీయమన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్, నాగారం మున్సిపలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్, కీసర మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు రమేష్ గౌడ్, శ్రీహరి గౌడ్, నాయకులు హరిగౌడ్, దయాకర్ రావు,భాస్కర్ గౌడ్,కృష్ణారెడ్డి, సురేష్, సుధాకర్ రెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




కాప్రా: కాప్రా, ఏఎస్‌రావునగర్ డివిజన్ల పరిధిలోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కాప్రాలోని హోలీ స్పిరిట్, ఏఎస్‌రావునగర్ బాప్టిస్ట్ చర్చిల్లో కార్పొరేటర్ స్వర్ణరాజు క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



శామీర్‌పేట: శామీర్‌పేటలోని చర్చిలో గ్రామ మాజీ సర్పంచ్ కిశోర్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ సాయిబాబు, ఫాదర్లు, క్రైస్తవులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.



మల్లాపూర్ డివిజన్ సూర్యనగర్ కాలనీలోని బెహేర్షబా చర్చిలో పాల్గొని కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, పాస్టర్ రంగారావు, నాయకులు



మేడ్చల్ : క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ ఉమానాగరాజును సన్మానిస్తున్న ఫాదర్ ఎంజే ప్రభాకర్

## ఘనంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ

మల్లాపూర్, డిసెంబర్ 25: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ కైలాసగిరి మల్లికార్జున స్వామి ఆలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడి పూజలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, నాయకులు జంపాల్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్: రామంతాపూర్ అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం జరిగిన అయ్యప్ప పడి పూజలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన వితరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ ప్రతినిధులు పాల్గొన్నారు.



హెచ్‌బీకాలనీ డివిజన్ కైలాసగిరి మల్లికార్జున స్వామి ఆలయంలో అయ్యప్ప పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## నేడు మాదిగ దండోరా కార్యవర్గ సమావేశం



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన మాదిగ దండోరా కార్యవర్గ సభ్యులు

నేరేడ్‌మెట్, డిసెంబర్ 25: మాదిగ దండోరా కార్యవర్గ సమావేశం గురువారం అల్వాల్ శుభశ్రీ గార్డెన్‌లో జరగనున్నట్లు కార్యవర్గ సభ్యులు తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని తమ కార్యాలయంలో వారు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు జరిగే మాదిగ దండోరా కార్యవర్గ సమావేశానికి తనవంతుగా భోజనాలు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమానికి అండగా ఉండి భోజన ఏర్పాట్లు చేస్తున్నందుకుగాను కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోనాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## సేంద్రియ వ్యవసాయంతోనే ఆరోగ్య తెలంగాణ సాధ్యం



పిట్టల ఆర్గానిక్ క్షేత్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 25: సేంద్రియ వ్యవసాయంతోనే ఆరోగ్య తెలంగాణ సాధ్యం అవుతుందని మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు.

ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అంకుషాపూర్‌లోని పిట్టల ఆర్గానిక్ ఫామ్‌ను జిల్లా రైతు సమన్వయ సహకార సంఘం అధ్యక్షుడు సంజీవరెడ్డితో కలిసి బుధవారం సందర్శించారు. భవిష్యత్ తరాలకు సంప్రదాయ వ్యవసాయ ఉత్పత్తులను అందించాలనే సంకల్పంతో పిట్టల శ్రీశైలం, కృష్ణవేణి దంపతులు నాడు ప్రత్యేక తెలంగాణ కోసం కొట్లాడినట్లుగానే నేడు ఆరోగ్య తెలంగాణ కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నారన్నారు. ఫామ్ సందర్శించిన వారిలో రైతులు పాల్గొన్నారు.

## చురుకుగా రోడ్డు విస్తరణ పనులు



రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ తదితరులు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 25: ఘట్‌కేసర్ పట్టణంలో బ్రిడ్జి నిర్మాణంతో పాటు వాహనాల రాకపోకలకు గాను రోడ్డు విస్తరణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా భూ బాధితులకు నష్టపరిహారం త్వరలో చెల్లిస్తామన్న హామీతో పూర్తి చేసిన కూల్చివేతలను బుధవారం ఆమె పరిశీలించారు. ఇండ్లు, వాణిజ్య సముదాయాలు కూల్చివేయటంతో రోడ్డుపై ఉన్న మట్టిని తొలగించారు.

పూర్తి స్థాయిలో రోడ్డు విస్తరణ జరిగిన తర్వాత బ్రిడ్జి పనుల వేగవంతం కావటంతో పాటు భారీ వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా ఉంటుందన్నారు. పట్టణంలోని ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సుల పునరుద్ధరణ చేపడుతామన్నారు. మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 25: మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కోరారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ 12వ వార్డులో రూ. 10 లక్షల నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను, రూ. 18 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను బుధవారం మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి కోట్ల రూపాయలు నిధులు కేటాయించి పనులు చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి కౌన్సిలర్లు అనురాధ యాదగిరి గౌడ్, రమేష్ గౌడ్, వెంకటేష్, సరిత, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



12వ వార్డులో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

## సంపూర్ణ కంఠస్థ ఋగ్వేద పారాయణం

బడంగ్‌పేట, డిసెంబర్ 25 : మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జిల్లెలగూడ గాయిత్రీనగర్‌లో ఋగ్వేదాన్ని పూర్తి చేసుకున్న విద్యార్థి ఆదిత్య జోషి సంపూర్ణ కంఠస్థ ఋగ్వేద ఘన పారాయణం చేశారు. బ్రహ్మశ్రీ చింతలపల్లి ఉమాశంకర ఘనాపాఠి 20 ఏండ్ల క్రితం అనేక మంది విద్యార్థులకు శ్రీ శారదాంబ వేద విద్యాలయంను స్థాపించి ఋగ్వేదములు బోధిస్తున్నారు. ఈ పాఠశాలలో ఋగ్వేద ఘనాంతమును పూర్తి చేసుకున్న అదిత్య జోషి విద్యార్థి సంపూర్ణ కంఠస్థ ఋగ్వేద ఘన పారాయణం చేశారు. వేద పాఠశాలలను ప్రోత్సహిస్తున్న వేద విద్యా వ్యాప్తికి కృషి చేసి ధర్మ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో వేద విద్యార్థులు పాల్గొన్నారు.



సంపూర్ణ కంఠస్థ ఋగ్వేద ఘన పారాయణం చేస్తున్న విద్యార్థి ఆదిత్య జోషి

## నండూరి సుమిత్ర సేవలు మరువలేనివి..

హయత్‌నగర్, డిసెంబర్ 25 : పార్టీకి నండూరి సుమిత్ర చేసిన సేవలు మరువలేనివని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎస్.వీరయ్య కొనియాడారు. బుధవారం నండూరి సుమిత్ర సంస్మరణ సభ హయత్‌నగర్ డివిజన్ ద్వారకామయినగర్‌లోని గ్రీన్ మెండోస్ కాంప్లెక్స్‌లో జరగింది. ముఖ్యఅతిథిగా ఎస్. వీరయ్య పాల్గొని మాట్లాడుతూ.. నండూరి ప్రసాదరావు ఉద్యమాన్ని నడుపుతున్న సమయం లో ఆమె కీలక భూమిక పోషించిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింగ్‌రావు, జాన్‌వెస్లీ, సీఐటీయూ రాష్ట్ర నాయకుడు భూపాల్, సీపీఎం నాయకుడు యాదయ్య, ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో యజ్ఞ మహోత్సవాలు

మన్సూరాబాద్, డిసెంబర్ 25: వైదిక విజ్ఞాన ట్రస్ట్ ఆధ్వర్యంలో నాగోల్ డివిజన్ జనప్రియ ఎన్‌క్లేవ్ పార్కులో రుగ్వేద, యజుర్వేద, సామవేద హవన సహిత గజేంద్ర మోక్ష ప్రవచన పాంచాహ్నిక జ్ఞాన యజ్ఞ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. బుధవారం రెండో రోజు వైదిక విజ్ఞాన ట్రస్ట్ వ్యవస్థాపకుడు వాడ్రేవు శ్రీనివాస్ రావు, ధర్మరక్ష సంస్థ వ్యవస్థాపకుడు చిట్టి హనుమత్ శాస్త్రి పర్యవేక్షణలో సుదర్శన హోమం నిర్వహించారు. వేద హవనము అనంతరం నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ దంపతులతో పాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఐదు రోజుల పాటు నిర్వహించనున్న ఈ యజ్ఞ మహోత్సవాలకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని ఆహ్వానించినట్లు ట్రస్టు, జనప్రియ ఎన్‌క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.



హోమం చేస్తున్న వేద పండితులు, పాల్గొన్న భక్తులు

## మాదన్నపేట గోశాలలో ఘనంగా పూజలు

సైదాబాద్, డిసెంబర్ 25 : మాదన్నపేట మార్కెట్‌లోని గోశాలలో బుధవారం శ్రీకృష్ణుడి అభిషేకం, నగర సంకీర్తన కార్యక్రమం ఘనంగా జరిగింది. అబిడ్స్ ఇస్కాన్ టెంపుల్ ప్రతినిధి ప్రేమరతన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీత సారాంశాన్ని ప్రతి ఒక్కరికీ తెలియజేసి ఆచరించేలా కృషి చేయడమే తమ లక్ష్యమన్నారు. హరేరామ, హరేకృష్ణ మంత్రాన్ని ప్రతి ఒక్కరూ జపించాలన్నారు. కార్యక్రమంలో గోశాల ప్రతినిధులు సహదేవ్‌యాదవ్, ఉగాది మహేశ్, నిరంజన్‌యాదవ్, శ్రీకాంత్, వెంకట్‌రెడ్డి, వరుణ్, పండిత్, యుగంధర్, జనార్దన్, అనిల్‌యాదవ్, వెంకటేశ్,నాగరాజ్ పాల్గొన్నారు.



శ్రీకృష్ణుడికి పూజలు చేస్తున్న దృశ్యం

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

మన్సూరాబాద్, డిసెంబర్ 25: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి జడ్జెస్‌కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను వనస్థలిపురం ఎస్‌హెచ్‌ఓ శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీల్లో శాంతిభద్రతలను కాపాడేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయన్నారు. చోరీలు, శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నమైనప్పుడు నిందితులను గుర్తించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, కాలనీవాసులు కరుణాకర్‌రెడ్డి, యాదగిరేంధర్ రావు, నాయకులు టంగుటూరి నాగరాజు, నర్సింహాగౌడ్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

కీసర, డిసెంబర్ 25: రోడ్డు ప్రమాదంలో యువడుడు మృతిచెందాడు. ఈ ఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలోని జరిగింది. పోలీసుల కథనం ప్రకారం..నాగారం మున్సిపాల్టీ పరిధిలోని రాంపల్లి గ్రామానికి చెందిన అంకర్ల శివకుమార్ ముదిరాజ్(29) ఓ కంపెనీలో పనిచేస్తున్నాడు. బుధవారం విధులు ముగించుకొని రాంపల్లి నుంచి చర్లపల్లికి వెళ్లే రోడ్డు మార్గంలో బైక్‌పై వస్తున్నాడు. ఆ మార్గంలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. రోడ్డు పక్కన మట్టి కుప్పలు ఉండటంతో చీకట్లో కన్పించకపోవడంతో బైక్‌పై వస్తున్న శివకుమార్ ప్రమాదవశత్తు కింద పడిపోయి తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే పడి మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొన్నారు. మృతుడికి తొమ్మిది నెలల క్రితం వివాహం జరిగింది.

## డిగ్రీ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి డా.బ్రిజేష్



డా.బ్రిజేష్

నేరేడ్‌మెట్, డిసెంబర్ 25: తెలంగాణ డిగ్రీ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డా.బ్రిజేష్, ఉపాధ్యక్షులుగా డా.జి.ఎన్ జగన్ ఎన్నికయ్యారు. బుధవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఫ్యాకల్టీ క్లబ్‌లో జరిగిన తెలంగాణ డిగ్రీ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ ఎన్నికల్లోఎన్నుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు మాట్లాడుతూ మల్కాజిగిరి కళాశాల నుంచి టీజీసీటీఏకి ఇద్దరు అభ్యర్థులు ఎన్నికవ్వడం సంతోషంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

## పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి



మాట్లాడుతున్న రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజ్‌కుమార్

కాప్రా, డిసెంబర్ 25: పద్మశాలీలు ఐకమత్యంతో ఉండి రాజకీయంగా ఎదగాలని రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజ్‌కుమార్ పిలుపు ఇచ్చారు. బుధవారం ఏఎస్‌రావునగర్ డివిజన్ మార్కండేయనగర్‌లోని పద్మశాలిసంఘం 33వ వార్షికోత్సవం జరిగింది. ఈ వార్షికోత్సవానికి రాష్ట్ర పద్మశాలిసంఘం అధ్యక్షులు వల్లకాటి రాజ్‌కుమార్, అఖిలభారత పద్మశాలిసంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి,ముఖ్యఅతిథులుగా విచ్చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కాప్రా పద్మశాలి సంఘం అధ్యక్షులు మల్లయ్య, ప్రధాన కార్యదర్శి ముత్యాలు, సత్యనారాయణ (వ్యాఖ్యాత),డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ పట్టాభి, డాక్టర్ నరసింహరావు, ఇంజినీర్ రాజ్‌కుమార్, బాబురావు, నరేంద్ర పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతి

కాప్రాడిసెంబర్ 25 : గుర్తు తెలియని మహిళ మృతి చెందిన ఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కుషాయిగూడ వెంకటేశ్వరస్వామి ఆలయం పక్కలైన్‌లో గుర్తు తెలియని మహిళ శాంతమ్మ(45)ఉందని సమాచారం తెలియడంతో పోలీసులు ఆమెను గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడే చికిత్స చేయించారు. డిశార్జు అయిన తరువాత ఆమె చక్రీపురం ఓల్డ్ ఏజ్ హోంలో చేర్పించారు. అక్కడ ఆమె అనారోగ్యంతో మంగళవారం మృతిచెందినట్లు తెలిపారు.తెలుగు భాష మాట్లాడుతుంది. మతిస్థిమితం సరిగా లేదన్నారు.శవపరీక్ష నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## 'రెడీ టు సర్వ్' ఆధ్వర్యంలో అన్నదానం

ఆర్కేపురం, డిసెంబర్ 25 : ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని రెడీ టు సర్వ్ ఫౌండేషన్ చైర్మన్ పెద్ది శంకర్ అన్నారు. బుధవారం నరసింహా అనురాధ కుమారుడు శరత్‌వంశీ జయంతి సందర్భంగా ఓల్డ్ ఏజ్ హోమ్‌లో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. ప్రతి ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు.